క్లుప్తంగా

ప్రకృతిని కాపాడుకుందాం

అర్వపల్లి: ప్రకృతిని కాపాడుకుందామంటూ సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాల గ్రీన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటాపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విపినేకుమార్, పాఠశాల ఇన్‌చార్జి జార్జి, హెచ్ఎం అమర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రమ, రజిత, నిఖిత, నిర్మల, భక్తి, ప్రభు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



ఏపీఎం రామును సన్మానిస్తున్న సిబ్బంది

నూతనకల్ : నూతనకల్ ఎస్ఐగా ఆర్.నాగరాజుగౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలతో డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయడంతో నల్లగొండ వీఆర్‌లో పనిచేస్తున్న నాగరాజుగౌడ్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు.

ఏపీఎంగా బాధ్యతల స్వీకరణ

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూర్ (ఎస్) మండల ఏపీఎంగా కందాల రాము సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం మంజుల ఇటీవల బదిలీపై మోతె మండలానికి వెళ్లారు. దీంతో నలగొండ డీఆర్‌డీఏలో పనిచేస్తున్న రాము ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రాములకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు చందునాయక్, యాదగిరి, సుధాకర్, రాణి, వీఓఏలు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది పద్మనాభరెడ్డికి నివాళి

చివ్వెంల : ఉమ్మడి రాష్ట్రంలో హైకోర్టు న్యాయవాదిగా పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందించిన సీనియర్ న్యాయవాది పద్మనాభరెడ్డి 12 వర్ధంతిని సోమవారం సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్ న్యాయవాదులు వీవీరావు, నాతి సవీందర్ కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, గుడిపురి వెంకటేశ్వర్‌రావు, కాకి రాంరెడ్డి,ఫరిదోద్దీన్, ఉమాపతి, శ్రీనివాస్ నాయుడు, ఎం.వెంకట్ రెడ్డి, మారపాక వెంకన్న, బత్తిని వెంకటేశ్వర్లు, పిట్టల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సత్యనారయణ, తోగటి మురళీ, కంచర్ల సతీష్, దోరపల్లి రమేష్, విద్యాసాగర్, నాయరణ, ఆర్, శ్రీనివాస్, ఎడిండ్ల అశోక్, రెగట్టి లింగయ్య, శ్రీనివాస్, క్రిష్ణ, మాసం శ్రీనివాస్, ప్రతాప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'దూదిమెట్ల' కాంగ్రెస్ కోవర్టు

సూర్యాపేటటౌన్ : దూదిమెట్ల బాలరాజు కాంగ్రెస్ కోవర్టు అని.. ఆయన ఉద్యమకారుల గురించి మాట్లాడటం సిగ్గుచేటని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్.. ఉమ్మడి జిల్లాలో జగదీష్‌రెడ్డి ఎవరికేం చేశారో అందరికీ తెలుసన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నీకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం జగదీష్‌రెడ్డి పెట్టిన భిక్షే అన్నారు. బాలరాజు కాంగ్రెస్ కోవర్టుగా మారి బీఆర్ఎస్ ఓటమికి కారణమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరేందుకు విషం కక్కుతున్నావని అర్థమైతుందని దుయ్యబట్టారు. బాలరాజు వెంటనే జగదీష్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మాచిరెడ్డిపల్లిలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసపులేటి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమిరెడ్డి, లింగమల్లు, ఉప్పలయ్య, నాతి నాగమ్మ, వడ్డే యాదగిరి, ఉప్పలమ్మ, కృష్ణమూర్తి, వీరయ్య, లబ్ధిదారులు నాతి కరుణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి మృతి సీపీఎంకు తీరనిలోటు

సూర్యాపేట అర్బన్ : సీపీఎం నాయకుడు గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని 11వ వార్డు రాయినిగూడెంలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, చెరుకు సత్యం, మండడి రాంజ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, కామల్ల లింగయ్య, నారాయణ వీరారెడ్డి, నంద్యాల కేశవరెడ్డి, మేకనపోయిన సైదమ్మ, నల్లమేకల అంజయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- వివిధ కాలనీల్లో రోడ్ల వెంటే ఏర్పాటు
- ఎక్కడా కనిపించని రక్షణ వలయాలు
- కొన్నిచోట్ల చుట్టూ కంపచెట్లు పెరిగినా పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో పట్టణ ప్రజలు



స్నేహనగర్ కాలనీలో రోడ్డు అంచులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు



ఇందిరమ్మ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన కంపచెట్లు

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలో పలు వార్డుల్లోని వివిధ కాలనీల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రోడ్ల పక్కన, ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన వాటి చుట్టూ రక్షణ వలయాలు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

ప్రజలు సంచరించే ప్రదేశాల్లోనే అధికం

పలు వార్డుల్లో ట్రాన్స్‌ఫార్మర్లు పాఠశాలలు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇష్టారీతిగా ఏర్పాటు చేశారు. వీటి సమీపంగా రాకపోకలు చేయాలంటే స్థానికులు భయపడుతున్నారు. పట్టణంలోని స్నేహనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలో పాఠశాల పిల్లలకు అందేంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. దీంతో ఏ సమయంలో ఎవరికి ఏ ఆపద రానుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్లక్ష్యం వీడని విద్యుత్ శాఖ

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని వివిధ కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని వివిధ కాలనీల ప్రజలు కోరుతున్నారు.

కంచె ఏర్పాటు చేయాలి



చాలా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు లేకుండా ఉన్నాయి. వాటి సమీపం నుంచి చిన్నపిల్లలు రాకపోకలు సాగిస్తుండడంతో ఎప్పుడేం జరగనుందని భయంగా ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి.

– హరీష్, స్నేహనగర్ కాలనీ, సూర్యాపేట

అధికారులు స్పందించాలి



విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలోని వివిధ చోట్లలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటుచేయాలి. వర్షాలు పడినప్పుడు ఎర్త్ వచ్చి ఇబ్బందులు పడుతున్నాం. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

– జనగాం మహాలక్ష్మి, స్నేహనగర్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



తుంగతుర్తి : గొట్టిపర్తిలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, చెవిటి వెంకన్న



మద్దిరాలలో రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు, చెవిటి వెంకన్న

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలం గొట్టిపర్తిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి ముగ్గు పోసి మాట్లాడారు. వెంపటిలో సన్నాయిల వెంకటేష్ కుమార్తెలకు రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేష్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి రవి ప్రసాద్, ఎంపీఓ సందీప్, హౌసింగ్ డీఈ జబ్బా రహమత్, ఏఈ పూజ, గ్రామ కార్యదర్శి శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు లబ్ధి

మద్దిరాల : ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. సోమవారం మద్దిరాలలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాలను అందజేశారు. కుక్కడంలో ఇందిరమ్మ ఇళ్లు, గుమ్మడవెల్లిలో సబ్‌స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కుక్కడంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, పచ్చిపాల సుమతి వెంకన్న, వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ అయేషా పర్వీన్, ఏఓ అనిషారూహి పాల్గొన్నారు.

బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : ఈ నెల 10, 17న జిల్లా కేంద్రంలో ఊర ముత్యాలమ్మ, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవార్ల బోనాల మహోత్సవాన్ని భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఊర ముత్యాలమ్మ , ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయాలను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సహకారంతో రూ.12 లక్షల వ్యయంతో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయ ఆవరణ సీసీ పనులను వేణారెడ్డి పరిశీలించారు. చి మాట్లాడారు. కృష్ణా టాకీస్ వద్ద ఊర ముత్యాలమ్మ, తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలోల్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సారగండ్ల రాములు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ డీఈ సత్యారావు, పట్టణ ఎస్ఐ ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వసతులు కల్పిస్తాం

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో 3వ విడత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యండి అంజద్ అలీ, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా దాసు, మిద్దె శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన

అర్వపల్లి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ కోరారు. సోమవారం అర్వపల్లి పీహెచ్‌సీలో గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయడం ద్వారా సహజ కాన్పు కానుందని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునిత, మాధవి, ఎల్‌టీ చొక్కయ్య, ఫార్మసిస్ట్ అనూష, గర్భిణులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి అని పస్తాల పల్లె దవాఖానా డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం నాగారం మండలం పస్తాల గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.సునీత, ఆర్.సుమ, అంగన్‌వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల, మేడే సుశీల, ఆయాలు నాగమ్మ, హేమలత, ఆశలు రాధ, అనిత, గర్భిణులు, బాలింతలు మహేశ్వరి, స్నేహలత, సుధ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

తుంగతుర్తి : సీజనల్ వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ బైన రమ్య అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలం న్నారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఆశాలు చిత్తలూరి రమ, నీలమ్మ ,మేరమ్మ ,పద్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన

అర్వపల్లి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ కోరారు. సోమవారం అర్వపల్లి పీహెచ్‌సీలో గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునిత, మాధవి, ఎల్‌టీ చొక్కయ్య, ఫార్మసిస్ట్ అనూష, గర్భిణులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నాగారం : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి అని పస్తాల పల్లె దవాఖానా డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం నాగారం మండలం పస్తాల గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.సునీత, ఆర్.సుమ, అంగన్‌వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల, మేడే సుశీల, ఆయాలు నాగమ్మ, హేమలత, ఆశలు రాధ, అనిత, గర్భిణులు, బాలింతలు మహేశ్వరి, స్నేహలత, సుధ పాల్గొన్నారు.

దాతల సహకారంతో కాలనీలో బోరు ఏర్పాటు

నాగారం : ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు బోరు వేయించామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రజినీకర్‌రెడ్డి, చిప్పలపల్లి మల్సూర్ అన్నారు. నాగారంలోని ఎస్సీ కాలనీ ప్రజలకు మంచినీరు అందించేందుకు తమ సొంత ఖర్చులతో సోమవారం నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా బోరు వేసే పనులను ప్రారంభించి మాట్లాడారు. కాలనీ ప్రజల నీటి ఇబ్బందులను చూసి కొత్త బోరు వేయించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ, జాజుల వీరయ్య, ఆకారపు కిష్టయ్య, కన్నెబోయిన అంజయ్య, చిప్పలపల్లి ఉపేందర్, చంద్రశేఖర్, రాజు, శివ, శ్రీకాంత్, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు వీడియో కాన్ఫరెన్స్

మునగాల : మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఉదయం పది గంటలకు 'వరి సాగులో నేరుగా విత్తనాలు విత్తే పద్ధతి, పామాయిల్ పంటలో యాంత్రీకరణ పద్ధతులు'అనే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి బుంగా రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మునగాల, ఆకుపాముల, రేపాల, నేలమర్రి క్లస్టర్ పరిధిలోని రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 1996–97 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, శ్రీహరి, శ్యాం, శ్రీను, యాదగిరి, వీరయ్య, రమేష్, శ్రీకాంత్, సైదులు, యోగి, రజిత, రాధిక, రేణుక, కవిత, ధనమ్మ, కృష్ణవేణి, అరుణజ్యోతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీటిని తొలగిస్తాం



కేజీబీవీలో నిలిచిన నీటిని పరిశీలిస్తున్న అధికారులు

అర్వపల్లి: జలమయంగా మారిన అర్వపల్లి కేజీబీవీని సోమవారం ఎంపీడీఓ గోపి, తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండకుడా సంత వద్ద కాలువను గ్రామ పంచాయతీ సిబ్బందిచే తవ్వించి చెరువులోకి వెళ్లేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, ఎస్ఓ నాగరాణి, పంచాయతి కార్యదర్శి డి.నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు, ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



విద్యార్థుల నోట్స్ పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పెన్‌పహాడ్ : విద్యార్థులు తెలుగు, ఇంగ్లిష్ భాషలపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతిలో తెలుగు మీడియం బయోసైన్స్ క్లాసును విద్యార్థులో కలిసి విన్నారు. అలాగే ఇంగ్లిష్ సబ్జెక్టుపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్.. హైస్కూల్, కేజీబీవీల్లో విద్యార్థులతో ముచ్చటించారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బందితో వేర్వేరుగా సమావేశమై మాట్లాడారు. భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ జానయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి, ఆర్ఐ రంజిత్ రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ ఆసీయాజబీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పెట్రోలింగ్ నిరంతరం చేపట్టాలి

- ఎస్పీ నరసింహ



పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట : గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్, తనిఖీలు నిరంతర ప్రక్రియగా ఉండాలని ఎస్పీ కె.నరసింహ సిబ్బందికి సూచించారు. సోమవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ పరికరాలు, స్టేషన్ రికార్డ్స్, స్టేషన్ మ్యాప్, గ్రామాల హద్దులు, కేసుల ఫైల్స్, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. అనంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ గురించి సమీక్షించారు. ఆయన వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : చిన్నారులకు నగదు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

చిన్నారులకు చేయూతనివ్వాలి

ఆత్మకూర్(ఎస్) : తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన చిన్నారులకు చేయూత అందించాలని ఎస్పీ నరసింహ దాతలకు సూచించారు. ఆత్మకూర్(ఎస్) మండలం గట్టికల్ గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన బాలురను ఆయన పరామర్శించారు. జిల్లా పోలీస్ సంక్షేమ నిధి నుంచి విద్యార్థులకు కొంత నగదుతోపాటు నిత్యావసర సరుకులు, పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరం శాంతి భద్రతలు పరిరక్షిస్తూనే ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఆర్ఎస్ఐ సాయిరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



అర్వపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేకు హాజరైన అధికారులు

అర్వపల్లి: ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్వపల్లి తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, ఎంపీడీఓ టి.గోపి కోరారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు హరిస్వరూప్, వెంకన్న, డాక్టర్ అర్జున్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

నాగారం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని నాగారం తహసీల్దార్ హరికిషోర్ శర్మ తెలిపారు. సోమవారం నాగారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో గ్రీవెన్స్‌డే నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పింఛన్లు, భూ సమస్యలపై పలు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఏఓ కృష్ణకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, ఎస్సారెస్పీ ఏఈఈ నవీన్, డాక్టర్ నాగరాజు, ఆర్అండ్ బి ఏఈఈ ఉదయ్‌కుమార్, మహిళ సమైక్య సీసీ గిరి తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలను బహిష్కరిస్తాం



డిమాండ్లతో కూడిన ఫ్లెక్సీతో పాదయాత్ర చేస్తున్న చింతయ్య

తుంగతుర్తి : మా గ్రామాన్ని అభివృద్ధి చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చింతకుంట్ల చింతయ్య అన్నారు. సోమవారం ఆయన రావులపల్లి నుంచి సూర్యాపేట కలెక్టర్‌కు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించకున్న నాటినుంచి నేటి వరకు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలైన మూడు ఎకరాల భూమి, దళిత బంధు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు ఇప్పటివరకు రాలేదన్నారు. గ్రామంలో సొంత అంగన్‌వాడీ భవనం లేక అద్దె భవనంలోనే కొనసాగుతుందన్నారు. గ్రామానికి మంజూరైన పీహెచ్‌సీకి సరైన వసతి లేక పక్క గ్రామం వెంపటిలో కొనసాగుతుందన్నారు. గ్రామానికి రావడానికి సరైన రోడ్డు సౌకర్యం, పశు వైద్యశాల, పూర్తిస్థాయిలో మురుగు కాలువలు లేవన్నారు. ఇప్పటికైనా గ్రామానికి మంజూరైన 30 పడకల ఆస్పత్రిని నిర్మించాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

స్నేహితుడికి చేయూత



రమేశ్‌కు ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

తిరుమలగిరి : అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న తాటిపాముల గ్రామానికి చెందిన మొలుగూరి రమేష్‌ను సోమవారం అతడి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు కలిసి పరామర్శించారు. రూ.15,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు యాకస్వామి, ప్రశాంత్, కుమారస్వామి, ఎర్ర భాష, మహేష్, ముత్తయ్య, పాక యాకన్న, ఐల ఉపేందర్, రాజ్ కుమార్, మధు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నులి పురుగులను నివారించాలి

నూతనకల్ : నులి పురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని నూతనకల్ ఎంపీడీఓ సునిత కోరారు. సోమవారం నూతనకల్ తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 11న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీటీ వంశీ, సందీప్, సీహెచ్ఓ శరణ్‌నాయక్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు 10వ తరగతి పాస్ అయిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ నాగరాణి కోరారు. అర్హులైన బాలికలు వెంటనే పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ఇళ్ల మంజూరులో అవకతవకలు

తుంగతుర్తి : ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అన్నీ అవకతవకలే జరుగుతున్నాయని, నిజమైన పేదలకు ఇళ్లు మంజూరు కాలేదని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. సోమవారం తుంగతుర్తిలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఇష్టానుసారంగా లబ్ధిదారుల జాబితాలు తయారు చేస్తూ.. గ్రామాల వారీగా ఇవ్వమంటే ఇవ్వకపోవడమే అవకతవకలకు నిదర్శనమన్నారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పేదవారికి ఇళ్లు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దశరథ, ధర్మానాయక్, షేక్ జానీ, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగి ఉండాలి

సూర్యాపేటటౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని సూర్యాపేట ఎంఈఓ శేషగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్‌లో విద్యార్థులకు ఎలక్షన్స్ నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కవాతు వందనం చేసి చూపరులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చికూరి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తుంగతుర్తి తహసీల్దార్ దయానందం అన్నారు. సోమవారం తుంగతుర్తిలోని మినీ స్టేడియంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషు కుమార్, సీడీపీఓ శ్రీజ, ఏపీఓ కృష్ణ, కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.